ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-3 జనవరి 5, 2015

ఆరోగ్యమే మహాభాగ్యం కాబట్టి తెలంగాణలోని తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆకాంక్షించారు. తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని అందుకోవాలని పిలుపునిచ్చారు. అంగన్‌వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, పిల్లలకు ప్రతి రోజు ఒక పూట పోషకాలతో కూడిన సంపూర్ణ భోజనం అందించే కార్యక్రమాన్ని నూతన సంవత్సర కానుకగా జనవరి 1 నుంచి అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ''ఆరోగ్య లక్ష్మి'' అనే పేరు పెట్టారు. ఆరోగ్య లక్ష్మి కార్యక్రమం ద్వారా గర్భిణీలు, బాలింతలకు మంచి ఆహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని 31,897 అంగన్‌వాడి కేంద్రాలు, 4,076 మినీ అంగన్‌వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు.

ఆరోగ్య లక్ష్మి కార్యక్రమంః-

★ గతంలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమం మొక్కుబడిగా సాగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమంలో చాలా మార్పులు తెచ్చింది.

★ ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లలకు గతంలో నెలకు 8 కోడి గుడ్లు అందించే వారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకు 16 కోడిగుడ్లు అందివ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. గుడ్లతో పాటు గోధుమలు, పాలపొడి, శనగపప్పు, చక్కెర, నూనెలతో కూడిన రెండున్నర కిలోల ప్యాకెట్‌ను ప్రతి నెల మొదటి తేదిన అందిస్తున్నారు.

★ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు గతంలో నెలకు 16 గుడ్లు అందించేవారు. తెలంగాణ రాష్ట్రంలో నెలకు 30 రోజుల పాటు రోజుకు ఒక గుడ్డు ఇవ్వాలని నిర్ణయించారు. గుడ్లతో పాటు ప్రతిరోజు పిల్లలకు అన్నం, పప్పు, కూరగాయలు, స్నాక్స్ అందిస్తున్నారు.

★ గర్భిణీలు, బాలింతలకు గతంలో నెలకు మూడు కిలోల బియ్యం, ఒక కిలో కందిపప్పు, అరకిలో నూనె అందించేవారు. 68 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో నెలకు 16 గుడ్లు, 81 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో నెలకు 25 గుడ్లు అందించేవారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 149 ఐసిడిఎస్ ప్రాజెక్టుల్లో నెలకు 30 రోజుల పాటు గుడ్లు అందిస్తున్నారు. గుడ్లతో పాటు కనీసం 25 రోజుల పాటు సంపూర్ణ భోజనం, 200 మిల్లీ లీటర్ల పాలు అందిస్తున్నారు.

★ ఈ పథకం ద్వారా తెలంగాణలోని 5,90,414 మంది గర్భిణీలు, బాలింతలకు, 18,20,901 మంది పిల్లలకు ప్రభుత్వం ద్వారా పోషకాహారం అందుతుంది.

---

సిపిఆర్ఓ టు సిఎం